# సంకెళ్ళు



వి. అశ్వినికుమార్

**ఆ రోజు జరిగిన పెళ్ళిచూపులు- నాకు అవాస్తవంగా- అధి వాస్తవికంగానే అన్పించింది. ఎందుకంటే తెరవెనక జరిగినది, పెళ్ళికూతురు- ఈ పెళ్లికి ఒప్పుకోవటానికి- పెళ్లి కొడుకు వంశంకాని, అతని చదువుకాని, అతని అందచందాలుకాని కాదు- కేవలం అతను అమెరికాలో ఉండటమే.**

అలాగే పెళ్లికొడుకు ఈ పెళ్లిచూపుల తంతుకు వచ్చింది, ఈ అమ్మాయి- 'అమ్మానాన్న'ల స్టేటస్ చూసికాని, ఆ వెన కవున్న ఆస్తిపాస్తులు కోరికాని కాదు- కేవలం అమ్మాయి చదువు అమెరికాలో ఉద్యోగం చెయ్యటానికి 'పనికి' వస్తుందని!

సరే, పెళ్లిచూపులు జరిగిపోయాయి. అతిధి మర్యాదలు- ఇచ్చిపుచ్చుకోవటాలు- పెట్టి- పెట్టించుకోవటాలు. ఈ విషయాలన్నిటికీ మధ్యవర్తిని కాబట్టి ఇవన్ని కూడా నిజానికి నీడలాగా అబద్ధానికి ఆసరాగా జరిగిపోయాయి.

ఓ ముహూర్తానికి అందరి దీవెనలతో పాటు సూత్రధారణ-అమ్మలక్కలు- కాకిముక్కుకు దొండపండులా-లాంటి గుసగుసలు ముసిముసి నవ్వులు కురిసాయి. పక్కనే పచ్చికబయలులో బఫే భోజనాలు, ఐస్‌క్రీంలు, ఫ్రూట్‌సలాడ్‌ల ఖాళీ ప్లేట్లు. ఎక్కడనుంచో వచ్చిన పిల్లలు- కుక్కలు మెల్లగా ఆరిపోతున్న దీపాలు; ఎడాపెడా పడివున్న కుర్చీలు వాడిపోతున్న పూలదండలు వీటన్నిటికీ నేనే ప్రత్యక్ష సాక్షిని కదా!

హనీమూన్ ప్రస్తావన వచ్చిందికాని ఎందుకో చివరి నిమిషంలో మానుకున్నారు. ఒకవారం రోజుల్లోనే కొత్త పెళ్ళికొడుకు అమెరికా ఎగిరిపోయాడు. హైదరాబాద్ విమానాశ్రయం కోలాహలంతో ఒక్కణ్ణి పంపడానికి వందమంది వెళ్ళాం. ఎవరి గొడవలో వాళ్లున్నారు. ఫోటోలు- ఫ్లాష్‌లు- జోక్‌లు- ఇంత గందరగోళంలో నరేష్ నా దగ్గరకొచ్చి "ఒకనెల రోజుల్లో పేపర్లు పంపుతాను వీసాకి గైడ్ చెయ్యండి. ఉషకి వీసా రాగానే వెంటనే పంపే ఏర్పాటు చేయండి. మీరే మద్రాసు తీసుకెళ్లాలి. మా వాళ్లు పట్టించుకోరు. తను రాగానే 60 K జాబ్ రెడీగా వుంటుంది".

ఇంకా పేపర్లు రాలేదే? అబ్బాయికి ఉద్యోగం ఏమిటి? అసలు లీగల్ వీసా ఉందా? ఈ అనుమానాలతో బాహాటంగానే ఉష పెంపుడు తల్లిగారు అవకాశం దొరికినప్పుడు నా కాలర్ పట్టుకుంటూనే వుంది.

ఇక్కడే మీకు ఉష ఫ్లాష్‌బ్లాక్ కొంత చెప్పాలి. తను పసికందుగా వున్నప్పుడు తల్లిదండ్రులు వింత పరిస్థితుల్లో చనిపోయారు. వాళ్లు ఏదో ప్రమాదంలో చనిపోయారని; కాదు ఆత్మహత్య చేసుకున్నారని చేదు నిజాలు, తీపి అబద్ధాలు ప్రచారంలో ఉన్నాయి. ఉష తల్లికి అక్క, సీతమ్మ తన ముగ్గురు ఆడపిల్లలతోపాటు ఉషను కూడా పెంచింది. కాని ఎక్కువ శ్రద్ధ తీసుకుని చదివించింది. పెద్దనాన్న సూర్యారావుగారే. తన స్వంత కూతుళ్లకంటే కూడా ఎక్కువ కేర్ తీసుకుని ఫార్మసీ చదివించాడు.

ఉషకంటే చిన్నవాళ్లయిన తన చెల్లెళ్లు అందరికీ పెళ్ళిళ్ళు జరిగిపోయినా ఉష ఏదో మిషతో ఆ విషయాన్ని వాయిదా వేస్తూ వస్తోంది. తన స్థితి తనకు అవగతం అయిన కొద్ది ఎక్కువగా ఇంట్రోవర్ట్‌గా అయిపోయి ఒక రకమైన నిరాసక్తత- డిప్రెషన్ మూడ్‌లో ఉంటుండేది.

"పాపం తల్లిదండ్రులు లేరు" అని సింపతీ, కనీసం స్నేహితులు కూడా లేరే అని నాకు ఆశ్చర్యం!

ఏదైనా మాట్లాడితే పొంతనలేని అసందర్భమైన ప్రశ్నలతో ఒక్కసారిగా బెదరకొడుతుంది. ఇది గమనించి వీలైనప్పుడు నేను కొంత చనువుగా ఆమె మానసిక స్థితిని అంచనా వేసే సాహసం చేశాను.

రూపం- వెన్నెల, బంగారం పోతపోసినట్లు. చిన్న ముక్కుపుడక తళుక్కున మెరుస్తుంది. ఎర్రని పెదవులు. వెలుగులేని నవ్వు! కబుర్లు చెప్పని చీకటి కనులు. కుంచించుకుపోయిన నుదురు. నిండైన వక్షం. పొడవైన జడ. ఆడ లక్షణాలన్నీ పుష్కలంగా వున్నాయి. కానీ మనుషులకు, పరిస్థితులకు దూరంగా ఎందుకు జరిగిపోతుంటుంది?

** ** **

మామూలుగానే వీసా పేపర్లు రావటానికి మూడు నెలలు గడిచిపోయాయి. ఈ మూడు నెలలు నరేష్ అమ్మ సుచిత్రాదేవిగారు కోడలిని ఇంట్లో పెట్టుకుని అప్పటి వరకూ అమ్మాయి చేస్తున్న ఉద్యోగం మానిపించి తన కొడుకు అవసరాలకు అనువుగా ఆమెను తీర్చిదిద్దటానికి, మార్చటానికి శతవిధాల ప్రయత్నించి చివరకు మూర్ఛపోయింది.

సుచిత్రాదేవిగారికి తనకు ఇష్టంలేని పనిగాని, నిర్ణయంగాని ఆ ఇంట్లో జరగటాన్ని హర్షించగల విశాల హృదయం లేదు. ఇంతటి అభిజాత్యం ఉన్నామె ఉష నిరాసక్తతను మెత్తటి షిఫాన్ చుడిదార్లలో, సిల్కు చీరలతో బ్యూటీపార్లర్ల ఫేషియల్స్‌తో మార్చాలని శతవిధాలా ప్రయత్నించి అలిసిపోయింది.

'అత్తమ్మా- ఆడవాళ్లకు ఇవన్నీ అవసరమా? ఇవన్నీ మొగవాణ్ణి ఆకర్షించటానికేనా' అని ఉష అడిగితే, ఆమె నోరు తెరిచి బుట్ట జాకెట్లు తడుముకోవలసి వచ్చింది.

'మీనాబజార్లో' నగలు రకరకాల గాజుల కొని ఎన్నారై భార్య స్టైల్‌గా వుండాలి" అని బోధిస్తుంటే "ఈ నగలు నాకు బరువు- ఈ స్టైలు నాకు బోరు" అని గొణిగేది. రాత్రి వేసిన నైటీ మర్నాటు మధ్యాహ్నం వరకు వదిలేదికాదు. స్నానంచేస్తే మంచి బట్టలు వేసుకోవాల్సి వస్తుందని!

ఇక తిండి విషయం. రోజూ కోళ్లు కుక్కలూ నడిచే ఆ ఇంట్లో పాలకూర, బెండకాయలు తప్ప తినని ఈ వింత కోడలు సుచిత్రగారికి ఒక సమస్యగానే తయారైంది ఈ అమ్మాయి తన కొడుకుని సుఖపెడుతుందా? తినడానికి ఇంత వండి పెడుతుందా? కనీసం పక్కలోనైనా పడుకుంటుందా? ఇలాంటి ప్రశ్నలతో ఆమె తల దిమ్మెత్తిపోయేది.

నేను చుట్టం చూపుగా వెళ్లినపుడు- "ఎంత పనిచేశారు" అని కొంత బాధ, కొంత నిష్ఠూరంగా అన్ని విషయాలు దాపరికం లేకుండా కక్కేది?

ఎప్పుడైనా అలా సాయంత్రం వాకింగ్ తీసుకువెళ్ళి "ఏమిటి నీ సమస్య" అని అడిగితే.

"ఏ సమస్య?" అని అమాయకత్వమో, గడుసుతనమో తెలియని ముసుగులో వుండిపోయింది.

"నీకు అసలు స్నేహితులు లేరా?" అని అడిగితే "మీరు స్నేహితులు కారా?" ఎదురు ప్రశ్న!

"నీ క్లాస్‌మేట్స్ ?"

"ఆc షబనా అని చాలా దగ్గర ఇప్పటికీ ఉత్తరాలు రాస్తుంటుంది. పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళి అవసరమా?"

"నీకు దేనిమీద ఆసక్తి"

"సన్నజాజిపూలు- చిన్నచిన్న కుందేళ్లు... అమ్మానాన్న...చిన్ని అక్వేరియంలో గోల్డ్‌ఫిష్"

ఎప్పటిదో పాతికేళ్లనాటి అవసాన దశలో వున్న అమ్మానాన్న ఫోటో తీసి చూపించింది.

"వీళ్లని నువ్వు చూడలేదుకదా? నీకెందుకు వీళ్లమీద ప్రేమ. కనీసం నిన్ను వాళ్లు పెంచనుకూడా లేదే? వాళ్లు నీ తల్లిదండ్రులని ఎవరో చెపితే నువ్వు నమ్మి అభిమానిస్తున్నావు. నిన్ను చిన్నప్పట్నించి పెంచి- నీ బాగోగులు చూసిన నీ చుట్టూ వున్న వాళ్లు నీకు పట్టరు..."

"నీవు గతంలో బతకాలనుకుంటున్నావా?" అని కాస్త గట్టిగానే అడిగాను. "నాకు గతానికి ఇప్పటి బతుక్కి తేడాలేదు. చీకటికి వెలుతురుకీ మధ్యలో తెరలేమీ లేవు" అంటూ వేదాంతిలా వెళ్లిపోయింది.

** ** **

నాలుగో నెల మొదట్లో పేపర్లు వచ్చినట్లు, సుచిత్రగారు ఆగలేక కోడల్ని తీసుకుని మద్రాసు వెళ్లి అట్టహాసంగా వీసాకి ఉషను లోపలికి పంపినట్లు ఏదో కోరితే వీసా ఇవ్వనట్లు! వీరంతా సపరివారంగా రాజధానికి వచ్చి నాకు ఫోనులో అన్ని వివరాలు చెప్పారు. దీనికి కూడా మీదే బాధ్యత అన్నట్లు ధ్వనికూడా వుందో లేక నాకే అలా అనిపించిందో!

ఆ తర్వాత నరేష్ చివాట్లు పెట్టేసరికి కోడల్తోపాటు ఫైల్ మొత్తం నా దగ్గరకు చేరాయి.

కావలసిన డాక్యుమెంట్లన్ని గుచ్చి ఇంకా కొన్ని అమెరికా నుంచి తెప్పించి ఒక ఏకాదశి రోజున ఉషాదేవికి అమెరికా 'వీసా పవర్' ఇచ్చి అట్టహాసంగా హైదరాబాద్ నుంచి న్యూయార్క్ పంపాం. ఆ ఒక్కరోజే ఉషను సంతోషంగా చూశాననుకున్నాను.

రోజులు, వారాలు, నెలల వరుసలో

ఉష విషయం మరుగునపడిపోయిందనుకున్నాను. అంతా సవ్యంగా జరిగిపోతుందనుకున్నాను. ఈ భ్రమలో నేనుండగా ఏదో ఒకటి, రెండు నీలి వార్తలు నావరకూ వచ్చి నా గిట్టనివాళ్లు కల్పించినవనుకున్నాను. ఒకసారి రాజధాని నుంచి-

"ఒకసారి మీరు వస్తే బాగుంటుంది..." అని డిప్లొమాటిక్ కాల్ వచ్చింది!

వెళ్లక తప్పదుకదా! అయితే అప్పటికే విషయం ముదిరి పాకానపడింది.

"ఈ పిచ్చిదాన్ని మావాడికి ఎందుకు కట్టబెట్టారు? నా కొడుకుని నానా హింస పెడుతోంది. వాడు రోజూ అమ్మా నాకీ పెళ్లి ఎందుకు చేశావు? అని ఏడుస్తున్నాడు. కక్కవల్సింది అంతా అయిన తర్వాత నాకు తలంటు కూడా అయింది.

ఆ సాయంత్రం ఫామిలీ మీటింగ్ పెట్టి అసలు విషయం రాబట్టడానికి ప్రయత్నించి విఫలుణ్ణయ్యాను. వీళ్లెవరూ నిజం చెప్పరు అన్న విషయం మాత్రం నిజమని తేలింది!

** ** **

తర్వాత సంఘటనలన్నీ త్వరగానే జరిగిపోయాయి. తర్వాత నెలలో నేను అమెరికా వెళ్లవలసి వచ్చింది. అది సెప్టెంబరు మాసం...

న్యూయార్కులో దిగి బాగేజి క్లెయిమ్ దగ్గర నరేష్ ఉండటం గమనించాను.

"ప్రయాణం బాగా జరిగిందా?" 24 గంటల ప్రయాణం తర్వాత జెట్‌లాగ్‌తో తెరిచిన కళ్లతో నిద్రపోతూ మాంట్‌విల్లీ ఇంటికి చేరాం. మర్నాడు- నేను లేచేసరికి అందరూ ఎవరిదారిన వాళ్లు వెళ్లిపోయారు.

మేడ మీది రూంలో నుంచి బైటకు చూశాను. ఒక లావుపాటి కాకి అరుస్తోంది. పక్కనే స్విమ్మింగ్ పూల్ ఎండిపోయింది. చుట్టూ పూలచెట్లు చల్లని ఎండలో వూగుతున్నాయి. సెప్టెంబరులో ఆకులన్నీ పసుపుపచ్చగా మారిపోతున్నాయి. పెద్దపెద్ద ఉడతలు చెట్లపై పరుగులు పెడుతున్నాయి. భయంకరమైన నిశ్శబ్దం ఆవహించి వుంది.

అంతలో, ఆ తోటలో చెట్లకు నీళ్లు పోస్తూ ఉష కనిపించింది. ఎన్నాళ్లైంది చూసి! అమెరికా ఆహారం- కొద్దిగా లావైంది. ఇంకా తెల్లగా మెరుస్తోంది. జుట్టు కత్తిరించింది- జీన్‌ప్యాంట్ టీషర్ట్‌లో వింతగా ఉంది.

నేను మెల్లగా దిగివచ్చి- స్విమ్మింగ్ పూల్ గట్టుమీద ఈజీఛైర్‌లో కూర్చొని చూస్తున్నా.

రంగురంగుల సీతాకోకచిలుకలు ఎగురుతూ పూలమీద వాలుతున్నాయి. కింద పచ్చని గ్రాస్. మెత్తగా కాలికి తగులుతోంది.

వుడెన్ కాంపౌండ్ పార్టిషన్ పక్కనేవున్న క్రోటన్సు వయొలెట్ పూలచెట్లు- కొన్ని గులాబి పూలచెట్లు- వీటి మధ్య ఉష ఎంతో సహజంగా వున్నట్లుంది.

మరి ఏమిటి సమస్య? ఎందుకు సమస్య? నా ఉనికిని గమనించి "హి!..." అని దగ్గరకు వచ్చింది.

ఉండండి కాఫీ తెస్తాను అని లోపలికి వెళ్ళి మగ్‌నిండా కాఫీ తెచ్చి పక్కనే కూర్చుంది.

పరీక్షగా చూశాను. దాదాపు సంవత్సరం అయింది. బుగ్గలు నిగనిగలాడుతున్నాయి. పెదాలు ఎర్రబడ్డాయి. టీషర్టు పిటపిటలాడుతోంది. జీన్సు- స్కిన్ టైటు తొడలకు అతుక్కుని ఉంది. ఉషాదేవేనా? అనుమానం వచ్చింది.

"ఒకే, ఎలా వున్నావు... కబుర్లు చెప్పు" అని మెల్లగా అడిగాను. "అంతా బాగానే వుంది. పోయిన నెలలో ఎగ్జామ్ రాశాను. అంతకుముందు సరిగ్గా చదవలేదు. ఇవ్వాలో రేపో రిజల్ట్సు రావాలి"

"దేనికి ఎగ్జామ్?"

"ఫార్మసీ లైసెన్సు కోసం. పాసైతే ఉద్యోగం వస్తుంది"

"అలాగా- నరేష్ ఎలా వున్నాడు?" ఎక్కడ జాబ్?

"ఇక్కడ దగ్గర్లోనే గాస్ స్టేషన్‌లో" ఇంక సంభాషణ పొడిగించలేదు. స్నానం చేసి బ్రేక్‌ఫాస్ట్- లంచ్ కలిపి తినేసి మళ్లీ నిద్ర



పోయాను.

** ** **

వారం పదిరోజుల్లో విషయాలు చాలా విడిపోసాగాయి. నరేష్‌కి, ఉషకి పొసగటం లేదు. కారణాలు అంత బలమైనవి కూడా కనపడటంలేదు.

స్థూలంగా ఉష అతనికంటే ఎక్కువ చదువుకుంది. ఇద్దరికీ కంపాటిబిలిటీ లేదు.

అతని గాస్‌స్టేషన్ జాబ్ కూడా లేబర్ జాబ్ అయిపోయింది.

నరేష్ సంగతి- అతను రోజుకు రెండు షిఫ్టులు పనిచేస్తున్నాడు. మూడోషిఫ్టు సెల్లార్లో మందుకొడుతూ సినిమాలు చూస్తున్నాడు. ఎప్పుడో అక్కడే నిద్రపోతూ తెల్లవారకముందే గాస్ స్టేషన్‌కు వెళ్లిపోతాడు. ఉదయం 7 1/2 గంటలకు రాజారాం- గీత చెరొక దారిన- వాడ న్యూయార్కు- ఈమె మాంట్‌విల్లి కౌంటీకి వెళ్లిపోతారు.

ఉష పగలంతా ఇంట్లో ఎక్వేరియం చేపల్తో- టివి బొమ్మల్తో, స్విమ్మింగ్‌పూల్, చుట్టూ పూలచెట్లతో ఎప్పుడైనా పుస్తకాలతో కాలం గడుపుతోంది.

నరాలు తెగిపోయే ఒంటరితనం- భయంకరమైన నిశ్శబ్దం అది చీల్చుకుంటూ ఫోను మోగినా భయం!

ఆమెలోని నిరాసక్తత నిరాశగా రూపుచెంది ఆమెను నీడలా వెన్నాడుతోంది!

"నాకు పిచ్చెక్కుతోంది. అతను శాడిస్ట్- కారక్టర్‌లెస్ బ్రూట్... ప్లీజ్ రిలీవ్‌మి" అంటూ స్వగతంలా మాట్లాడింది.

ఆ సాయంత్రం-

"పద గాస్ స్టేషన్‌కి వెళ్దాం" అని బయలుదేరదీశాను. దగ్గరే నడిచి వెళ్లవచ్చు. బయట చలి సంగతి తెలియక మామూలుగా బయలుదేరాను.

"ఏయ్ యూ విల్ ఫ్రీజ్. ఈ జెర్కిన్ వేసుకోండి..." అని ఎంతో శ్రద్ధగా జర్కిన్ ఇచ్చి మెడచుట్టూ కాలర్ వేసి జిప్ పెట్టింది. ఆడది సేవ చేస్తే మనసుకు ఎంత హాయిగా ఉంటుంది.

అప్పటికి కాస్త ఎండ వుంది! బ్రిటనీ రోడ్‌లో నుంచి మాంట్‌విల్లీ రోడ్ తిరిగాం. ఓ కిలోమీటర్ సైడ్‌వాక్ మీద నడుస్తున్నాం. అక్కడ కూడా ఖాళీ పొలాలు కనపడుతున్నాయి.

ఒకటి రెండు పాడుపడిన ఇళ్లు దాటాం. చిన్న షాపింగ్ సెంటర్. తర్వాత గాస్ స్టేషన్! మా రాక చూసి నరేష్ కొంచెం సిగ్గుపడ్డాడు! సహజంగానే.

ఇండియాలో ఎంతో స్టేటస్ మెయింటైన్ చేసిన ఫామిలీ ఇక్కడ గాస్ స్టేషన్ (మన భాషలో పెట్రోలు బంక్) ఉద్యోగం. ఎంత అమెరికాలో వున్నా తెలిసినవాళ్ల దగ్గర చిన్నతనంగానే వుంటుంది.

కాబిన్‌లోనికి వెళ్లాం! స్టేషన్ ఓనర్ ఉన్నాడు.

"హి- ఇయామ్ జాన్"

"హౌడూయూడూ"

"షి ఈజ్ ఉషా. శామ్స్ వైఫ్" అన్నా.

"వాట్? షి ఈజ్ శామ్స్ (నరేష్) వైఫ్? హి నెవర్ టోల్డ్‌మి? ఎనీవే యూ ఆర్ బ్యూటిఫుల్ బేబీ. వాట్ ఆర్‌యూ డూయింగ్ విత్ దిస్ బీస్ట్..." అని పెద్దగా నవ్వాడు. అంతలోనే "ఐయామ్ జస్ట్ జోకింగ్! హి ఈజ్ ఏ హార్డ్ వర్కింగ్‌గై! హ్యాపీ ఏ నైస్ డే...." అని వెళ్లిపోయాడు.

పరీక్షగా చూశాను. దాదాపు సంవత్సరం అయింది. బుగ్గలు నిగనిగలాడుతున్నాయి. పెదాలు ఎర్రబడ్డాయి. టీషర్టు పిటపిటలాడుతోంది. జీన్సు- స్కిన్ టైటు తొడలకు అతుక్కుని ఉంది. ఉషాదేవేనా? అనుమానం వచ్చింది.
"ఒకే, ఎలా వున్నావు... కబుర్లు చెప్పు" అని మెల్లగా అడిగాను. "అంతా బాగానే వుంది. పోయిన నెలలో ఎగ్జామ్ రాశాను. అంతకుముందు సరిగ్గా చదవలేదు. ఇవ్వాలో రేపో రిజల్ట్సు రావాలి"

మేము గాస్ స్టేషన్‌కి రావటం- సంవత్సరం నుంచి ఉష రాని చోటికి, ఓనర్ కామెంట్స్- ఇవన్నీ నరేష్‌ని మరీ చిన్నబుచ్చుకునేట్లు చేశాయి.

మళ్లీ మేమిద్దరం నడిచి ఏడుగంటలకు ఇంటికి చేరాం. అప్పుడే రాజారాం- గీత చెరొక కారులో ఇంటికి చేరారు.

మర్నాడు మెయిల్‌లో ఉష రిజల్ట్స్ వచ్చాయి!

** ** **

అన్ని సబ్జెక్టుల్లోనూ క్వాలిఫైయింగ్ గ్రేడ్‌కంటే తక్కువే వచ్చినాయి. 75శాతం కన్నా తక్కువ వస్తే మళ్లీ పరీక్షలు రాయాలి. ఈ మార్కుల తోపాటు రాబోయే పరీక్షలకు అప్లికేషన్ కూడా పంపారు.

ఆ రాత్రి లివింగ్ హాల్లో టివి రంగు నీడల్లో అందరి ముఖాలు సీరియస్‌గా ఉన్నాయి.

నరేష్ నిప్పులు కక్కుతున్నాడు. అన్నిటికీ తామరాకు మీద నీటిబొట్టులా ఉండే రాజారాం సోఫాలో ఇబ్బందిగా కదులుతున్నాడు.

పూర్తిగా అమెరికన్ లైఫ్‌స్టైల్‌ని ప్రేమిస్తూ భారతనారిలా జీవిస్తున్న గీత- పరిస్థితుల్ని అంచనా వేస్తూ...

"ఉషా! రోజూ చెప్పేదాన్ని కదా! కష్టపడి చదివి పాస్ అవమని. ఇప్పుడు చూడు మళ్లీ పదినెలల తర్వాతగాని ఎగ్జామ్ రాయలేవు! నీవు కూడా జాబ్‌లో చేరితే మీ ఇద్దర్నీ ఎపార్ట్‌మెంట్‌లో పెడదామనుకున్నాను. ఇప్పుడు వీడి సంపాదన తిండికే చాలదు కదా. ఇంటి అద్దె ఎలా కడతారు? అఫ్‌కోర్స్ మీరు ఇక్కడుంటే మాకేమి ఇబ్బంది లేదనుకో! వచ్చే నెలలో రాజు, గోపీ వస్తున్నారు కదా! అప్పుడు మీకైనా ఫ్రీడం వుండదు కదా"

రాజారాం "యా...యా..." అంటున్నాడు మధ్యలో.

నరేష్ అయితే బుసలు కొడుతున్నాడు.

ఈ అవాస్తవిక పరిస్థితుల్లో ఇక్కడ సంపద- కాళ్లకింద కార్పెట్లలో చెక్కగోడల మీది వాల్‌పేపర్లలో- లివింగ్‌రూం సోఫా సెట్లలో, డైనింగ్‌రూం ఓవల్ టేబుల్, హైబాక్ కుర్చీల్లో, తలపై సీలింగ్‌కు వేళ్లాడే షాండిలీర్లలో- ఇంకాస్త బైటకు వెళ్తే పోర్టికోలో పార్క్‌చేసి వున్న ఫోర్డ్- టయోటా కార్లలోనే వుండిపోతోంది. వ్యక్తుల మధ్య సంబంధాలు- భార్యాభర్తల అనుబంధాలు అన్ని డాలర్లతో ముడిపడి వున్నాయి. ఇక్కడ పనిచేయలేని వ్యక్తి పనికిరాని మనిషి- ప్రాణంపోయిన మనిషిలా తనకుతానే భారం. నిన్ను మోయటానికి ఎవరికీ ఓపికా తీరికా వుండదు. నీ భర్త అయినా, నీ భార్య అయినా దూరాలన్నీ ఒకటే!

అన్నిటికి కార్పెట్టు మీద కూర్చొన

మూగగా రంగులు మారుతున్న టివి వెలుగులో తన ముఖానికి హరివిల్లులాంటి మాస్క్ వేసుకున్నట్లు తన పెద్దపెద్ద కనుల్లో కదులుతున్న వెలుగు నీడల్ని రెప్పలు వాల్చి దాస్తున్నట్లు-

నవరసాల్ని మనకందించే టి.వి సెట్టు తనకేమీ పట్టనట్టు, తనకేమీ ఆలోచనలు లేనట్లుగా- నిర్వికారంగా ఉండిపోయింది ఉషాదేవి!

** ** **

మర్నాడు గాస్ స్టేషన్‌కు వెళ్లాను. ఉదయం పదకొండు గంటలకు- శ్రీకాంత్ న్యూయార్క్ నుంచి వచ్చి నన్ను పికప్ చేసుకుంటాను అక్కడ వుండమని ఫోన్ చేశాడు.

ఒక్క అరగంట నరేష్ దగ్గర కూర్చున్నాను. ఆ సమయంలో బిజినెస్ డల్‌గా వుంటుంది!

"ఇక నా వల్లకాదు ఈ గొడ్డు చాకిరీ నేను చెయ్యలేను. ఇప్పటివరకూ ఓపిక పట్టాను. రెండేళ్ళనుండీ రోజుకు 20 గంటలు ఎండలో- వానలో- మంచులో ఈ కూలి చేస్తున్నాను. ఇక్కడ వచ్చే రెండువేల డాలర్లు- టిప్పులతోసహా! ఇండియా తీసుకెళితే ఎనభైవేలు. కాని ఇక్కడ రెండువేలే! ఉషని చేసుకున్నది తను జాబ్ చేస్తుందని. నెలకు అయిదారువేల డాలర్లు వస్తాయని. కాని ఈ వాలకం చూస్తే ఆ లక్షణాలు, లక్ష్యం ఏమీ వున్నట్లు లేదు. ఇంకా నన్ను ఇంత వరకు తన భర్తగా కూడా దగ్గరకు చేరనివ్వలేదు. ఈ దెయ్యాన్ని నాకెందుకు అంటగట్టారు?" అని వాపోయాడు!

ఇప్పుడతనికి తన మనిషిలేదు. పనిచేసి సంపాదించే మిషనూ లేదు. అతని బాధ నేనర్థం చేసుకోగలను. కాని సమస్యను ఎలా పరిష్కరించాలి?

ఇంతలో రాకెట్టులాంటి వాన్‌లో శ్రీకాంత్ వచ్చాడు. నరేష్‌కి బై చెప్పి వాన్ ఎక్కాను. మాంటివెల్లీలోనే రెండు మూడు షాపింగ్ సెంటర్లు తిప్పాడు. ఇతనికి నరేష్‌కి ఇచ్చి పుచ్చుకోవటాలు వున్నాయి.

ఒక ఇండియా స్టోర్‌లో వాసవి- అసలు పేరు వాసవదత్త- గుజరాతీ అమ్మాయిని పరిచయం చేశాడు. గుండ్రటి ముఖం పొట్టిగా వుంది. అందుకే గుజరాతీలను ఇక్కడ గుజ్జులంటారు.

బైటికి వస్తుంటే చెప్పాడు- నవ్వుతూ "ఎలా వుంది నరేష్ గర్ల్‌ఫ్రెండ్? ఈ విషయం మీ ఉషకి తెలుసు" అన్నాడు. ఈ సమస్య రోజురోజుకి జటిలమైపోతున్నట్లుంది నాకు. నన్ను గిరగిర తిప్పి మాక్‌గ్రెయిన్ "ఫ్రెంచ్ కిస్" సినిమా చూపించి ఒక బక్కెట్టు పాప్‌కార్న్, లీటర్ కోకోకోలా తాగించి రాత్రి ఇంటి దగ్గర వదిలేసిపోయాడు శ్రీకాంత్. అతను చెప్పిన విషయాలలో గాసిప్‌కంటే వాస్తవాలే ఎక్కువ వున్నట్లు తర్వాత తెలిసింది.

ఎక్కువ రోజులు ఏదో ఒకచోటికి తిరుగుతూనే వున్నా. అప్పుడప్పుడు ఉషతో ఒంటరిగా లేక జంటగా ఉండే అవకాశం చిక్కేది.

ఉదయం అందరూ వెళ్ళిపోయిన తర్వాత తీరిగ్గా బ్రేక్‌ఫాస్ట్ చేసి- స్విమ్మింగ్‌పూల్ సైడ్ హాల్లో తెరలన్నీ తీసి కార్పెటుమీద పడుకుని నీలం- ఊదారంగుల్లో కనీసం పక్షులు కూడా ఎగరని ఆకాశాన్ని చూస్తుంటే రకరకాల ఆలోచనలు ముసిరేవి.

ఉష కొంత ఇంటిపని- కొంత తోటపని చేసి ఎప్పుడో నా దగ్గరకు వచ్చి కూర్చునేది. గొప్ప చెప్పకూడదుకాని నాకు వైన్ రుచి, వాసన ఎంత బాగా తెలుసో ఓ స్త్రీ నా పక్కన వుంటే ఆ వింత వాసన వెంటనే తెలిసిపోతుంది. ఆల్‌పచినో 'సెంట్ ఆఫ్ వుమన్' అందుకే నాకు బాగా నచ్చింది. అలాంటి నాకు నా చెంత రుచి, వాసనలేని ఓ గాజు బొమ్మ కూర్చున్నట్లుండేది! సృష్టిలో కొన్ని పూలకు వాసన ఎందుకుండదు? అయినా నాకు తెలుస్తున్న సంగతులతో నా మనసులోని గొలుసులు ఒక్కొక్కటి తెగిపోతున్నట్లు అనిపించి- తెలియని స్వేచ్ఛను ఫీలయ్యేవాడిని.

"మీకు తెలుసా? గీతా ఆంటీకి అమెరికన్ బాయ్ ఫ్రెండ్ వున్నాడు?" అని లాండ్ మైన్ పేల్చింది.

నాకున్న సంకెళ్ళలో మరొకటి తెగిపోయింది.

"అవును. మీరు రోజూ న్యూయార్క్ వెళ్తారు- ఉదయం వెళ్లి రాత్రి వస్తారు అంతసేపు ఎక్కడ తిరుగుతారు? ఏం చూస్తారు?"

"ఓ! న్యూయార్క్ చూడాలంటే ఎన్నిరోజులైనా చాలవు. లేడీ లిబర్టీ- ఎంపైర్ స్టేట్ బిల్డింగ్- వరల్డ్ ట్రేడ్ సెంటర్ జాక్సన్ హైట్స్- రేడియో సిటీ- యుఎన్ఓ సెంట్రల్ లైబ్రరీ ఒకటేమిటి? మన్‌హటన్ మహాసౌధాల అద్దాల అరణ్యంలో దారి తప్పటం నాకెంతో ఇష్టం" తన్మయత్వంతో చెప్పున్నాను.

"రియల్లీ- ఒకరోజు నన్నూ తీసుకు వెళ్ళండి" అని ఊరుకుంది.

అప్పటివరకూ ఉష మాంట్‌విల్లి వదిలి బైటకు రాలేదన్న సంగతి తెలియదు.

ఓ! పిటీ! అనుకున్నాను.

నా గుండెలోతుల్లో ఏదో సన్నని సంగీతం వినపడుతోంది.

** ** **

ఒక వీకెండ్ టెంపుల్ ఫండ్ రైజింగ్ ప్రోగ్రామ్‌కి వెళ్ళాం. మౌంట్‌విల్లి దగ్గర్లో వెంకటేశ్వరస్వామి దేవాలయం కడుతున్నారు. ఆ రాత్రి ఫండ్ రైజింగ్ మ్యూజికల్ నైట్ జరుగుతోంది. కుర్రకారు పాటలు పాడుతూ డాన్సులు చేస్తున్నారు. అక్కడ పరిచయం అయిన రామారావుగారు చెప్పారు. "ఇది పది ఎకరాల స్థలం. ఇండియన్స్ అసోసియేషన్ 10 మిలియన్ల డాలర్లకు కొన్నారు- బ్యాంక్ ఆక్షన్‌లో. ఇక్కడవున్న చర్చి- దివాళ తీసింది. అప్పుల కింద బాంక్‌వాళ్లు వేలం వేశారు."

అంటే ఒకప్పటి చర్చి ఇప్పుడు హిందూ టెంపుల్‌గా మారుతోంది.

వీళ్ళకీ దైవభీతి వుందికదా. అందుకని చర్చి మెయిన్ ఆల్టర్‌ను పడగొట్టకుండా కమ్యూనిటీ హాల్ చేశారు.

ఇంతలో తు చీజ్ హై బడి మస్తుమస్తు" అని పాడుతున్నారు. నాకెంతో ఆనందంగా వుంది. డొనేషన్లు వచ్చిపడుతున్నాయి. రాజా వెయ్యి డాలర్లు ఇచ్చాడు.

ఎక్కడ ఉష? ఆ మూలెక్కడో కూర్చుని స్పూనుతో ప్లేటులో కెలుకుతోంది. ఇంకేమీ పట్టనట్టు? "అవును ఇక్కడ గుడి ఎందుకు కడుతున్నారు?" అంది.

** ** **

మరో వీకెండ్, అట్లాంటిక్ సిటీకి ప్రోగ్రాం పెట్టాను. ఇక్కడికి 3 గంటలు డ్రైవ్.

అది శుక్రవారం రాత్రి. ఎర్లీగా డిన్నర్ చేసి ఏడున్నరకే బయలుదేరాం.

రాజారాం లింకన్ టేన్‌కార్ పెద్ద పడవలా వుంటుంది. వెనుక సీటులో గీత- రాజారాం రిలాక్స్ అవుతున్నారు.

ముందు నరేష్ డ్రైవింగ్ సీటులో వున్నాడు.

ఉషని ముందు ఎక్కించి విండో పక్క నేను కూర్చున్నా. కారు గాలిలో తేలిపోతున్నట్లుంది. లోపల హీటర్ వేడికి వెచ్చగా వుంది.

ఊరుదాటే సరికి ఉష నన్ను ఆనుకుని కూర్చుంది. అమెరికాలో కార్లన్నీ అట్లాంటిక్ సిటీకి వెళ్తున్నట్లు ఈ ట్రాఫిక్ ఏమిటి? శుక్రవారం అట్లాంటిక్ సిటీలో కాసినోలు అన్ని చుట్టుపక్కల సిటీల నుంచి ఫ్రీరైడ్ ఏర్పాటు చేస్తారు. రెండు రాత్రిళ్ళు- రెండు పగళ్లు ఇక బయట ప్రపంచంతో పనివుండదు.

దారిలో వర్షం మొదలైంది.

"బి కేర్‌ఫుల్" అంటున్నాడు రాజారాం.

దూరంగా కారేదో బ్రేక్‌డౌన్ అయినట్లుంది. వర్షంలో తడుస్తూ ఎవరో లిఫ్ట్ అడుగుతున్నారు. ఎవ్వరూ ఆపటంలేదు. అది చూసి "పాపం ఆపుదామా..." అంది ఉష.

అది సమాధానం చెప్పవలసిన ప్రశ్న కాదన్నట్లు కారు దూసుకుపోయింది ముందుకు.

రాత్రి పదిగంటలకు తాజ్ చేరాం. దీనికి తాజ్ అని పేరెందుకు పెట్టారో ప్రపంచంలో కెల్లా ఇదే పెద్ద బిల్డింగ్ అని అంటారు.

కారు వదో అంతస్తులో పార్క్‌చేసి గ్రౌండ్ ఫ్లోర్‌కి, గ్రాండ్ సెంట్రల్‌హాలుకి వచ్చాం. విశాలమైన మెట్లు, ఎర్రటి కార్పెట్టుతో మెరిసిపోతోంది.

మెట్లకి ఇరువైపులా వెన్నెల పోత పోసినట్లు పాలరాతి బొమ్మలున్నాయి. అవి బొమ్మలు కాదు అమ్మాయిలని తెలియటానికి ఎక్కువ సమయం పట్టలేదు.

"ఛీ సిగ్గులేకుండా..." ఉష గొణుగుతోంది.

"వాటీజ్ రాంగ్. ఐ విల్ ఆల్సో పోజ్- ఇఫ్ దే పే మి" అని గీత అనటం విన్నాం.

నా లోపలి గొలుసు ఇంకొకటి తెగిపోయింది.

నరేష్ బ్లాక్ జాక్ ఆడేందుకు వెళ్ళాడు. గీత- రాజారాం స్లాట్ మిషన్ల దగ్గర బిజీగా వున్నారు.

"ఏమోయ్ నా డబ్బు ఎప్పుడూ పోతుంది ఇక్కడ. ఐ హావ్ నెవర్ ఒన్" అంటున్నాడు రాజా

లోపల ఎంతో చల్లగా వుంది.

ఉష మెల్లగా నన్ను అతుక్కుపోయి తిరుగుతోంది.

కేసినో వాతావరణం.

ఇక్కడ అప్‌బీట్ మూడ్, పక్కన ఉషా వలయం, స్లాట్ మిషన్ల గలగలలు... ఓహ్ వాటెనైట్?

"నేనూ ఆడతాను" అంది. పది డాలర్లు చిల్లర తీసుకొని ఇచ్చాను. ఇద్దరం చెరో మిషన్ దగ్గర నిలబడ్డాం.

"డు యు బిలీవ్ ఇన్ లక్" అడిగాను.

"ఐ డోంట్ నో వాట్ లక్?" ఎదురు ప్రశ్న.

ఇంతలో ఒక జపాన్ అమ్మాయి బుట్ట నిండా డాలర్లు వచ్చి పడ్డాయి. సంతోషంగా కేకలు.

అందరూ నిమిషాల్లో పది డాలర్లు పోగొట్టి ఉష నా పక్కన చేరింది.

నేను రెండు మూడు మిషన్లు మారి లీవర్ గట్టిగా లాగాను. గలగల రాలాయి క్వార్టర్లు! ఉష సంతోషంతో గెంతింది. నీలో ఇంత హుషారుందా?

కౌంటర్ దగ్గర బుట్టఇస్తే ఆటోమేటిక్ కౌంటింగ్‌లో 32 డాలర్లు ఇచ్చాడు.

గీతాఆంటీ ఎక్కడా? అంటూ వెతికి పట్టుకున్నాం.

"నా కోటా అయిపోయిందయ్యా, ఏమోయ్ నీ సంగతేమిటి?" రాజారాం అంటున్నాడు.


గీత బుట్టనిండా కాయిన్స్ తెచ్చింది.

"ఇవ్వాళ డబ్బులురావటం! ఎప్పుడూ పోవటమే. ఈరోజు చాలా లక్కీ... అంటూ గీత సంతోషంగా నవ్వుతోంది! అందానికి ఆనందం తోడయినట్లు!

** ** **

తర్వాత బైటకు వచ్చాం. ఒక్కసారిగా అట్లాంటిక్ చలిగాలులు ముఖాలకు తగి

నరాలు తెగిపోయే ఒంటరితనం- భయంకరమైన నిశ్శబ్దం అది చీల్చుకుంటూ ఫోను మోగినా భయం! ఆమెలోని నిరాసక్తత నిరాశగా రూపుచెంది ఆమెను నీడలా వెన్నాడుతోంది! "నాకు పిచ్చెక్కుతోంది. అతను శాడిస్ట్- కారక్టర్‌లెస్ బ్రూట్... ప్లీజ్ రిలీవ్‌మి"



లాయి చల్లగా- అతి చల్లగా చేతులు ముడుచుకుపోతున్నాయి. జెర్కిన్ జేబుల్లో చేతులు పెట్టుకుని ఆ చెక్క ఫ్లోరింగ్ మీద చల్లని ఉప్పు తుంపర్లు మీద పడుతుంటే గాలికి ఎదురు నడవటం ఓ వింత అనుభవం.

అక్కడే పక్కనే "ఇక్కడ మీ అదృష్టం చెప్పబడును" అని "అరచేయి చూస్తామని" చిన్నచిన్న సైన్‌బోర్డులు ఉన్నాయి! మనుషులెక్కడైనా ఒక్కటే- బలహీనతలు, యూనివర్సల్ వీటికి జాతి, మత బేధాలుండవు!

తెల్లవారుతుండగా ఇల్లు చేరాం.

** ** **

అట్లాంటిక్ సిటీ ట్రిప్ కూడా ఉషకు కీడే చేసింది. ఆ తర్వాత రాత్రి నరేష్ చేసిన గొడవ నాతోచెప్పింది. "మీతో చనువుగా వున్నానని అసూయతో మండిపోతున్నాడు. హి ఈజ్ ఎ బీస్ట్" అని.

"మీకు తెలుసా నేను కావాలనే ఎగ్జామ్ సరిగ్గా రాయలేదు" అని ఆర్‌డిఎక్స్ పేల్చింది!

ఇంకా ఎన్ని వినాలో?

"నేను ఎగ్జామ్ పాసయితే ఉద్యోగం వస్తుంది. ఉద్యోగం వస్తే నన్ను వదిలిపెట్టడు? ఇప్పుడు నన్ను ఎలా వదిలించుకోవాలా అని వంకలు చూస్తున్నాడు. ఎస్! అదే రాక్షావాలి" అని నిజాలు కక్కింది.

నాలో గొలుసులన్నీ తెగిపోయాయి. ఇప్పుడు కనుల ముందు పొరలు కూడా విడిపోతున్నాయి.

ఆ రాత్రి మెలకువ వచ్చి ఆమె గది తలుపు తీసి చూశాను.

అంత పెద్ద క్వీన్ బెడ్‌మీద నిశ్శబ్దం గూడు కట్టినట్లు, నిరాశ నిద్రపోతున్నట్లు- పోతపోసిన మంచు గడ్డలా పడివుంది!

** ** **

ఆ తర్వాత రోజుల్లో నాతో ఇంకా చనువుగా ఉంటోంది. నన్ను వదిలిపెట్టకుండా తిరుగుతోంది. నాలో- నా ఎద లోయల్లో మోగిన సంగీతం ఇప్పుడు స్పష్టంగా చెవుల్లో వినపడుతోంది.

** ** **

ఆ రాత్రి డిన్నర్ తర్వాత, నరేష్ ఒక్కసారిగా ఫ్లాష్‌న్యూస్ చెప్పాడు. "రేపు నేను ఇండియా వెళ్తున్నాను. ఒక నెలరోజుల్లో వస్తాను..."

ఎవరితో చెప్తున్నాడు? అందరం అవాక్కయిపోయాం!

"ఏమిటిరా ఇంత సడెన్‌గా...?" గీత.

"ఎందుకోయ్ ఇప్పుడు?" రాజారాం.

"ఇంకో వారం రోజుల్లో నేను కూడా వస్తాను కదా" నేను.

ఉష మౌనంగా ఉండిపోయింది.

మర్నాడు రాజారాం, నేను కెన్నెడీ ఎయిర్ పోర్టులో ఎయిర్ ఇండియా ఫ్లైటు ఎక్కడానికి నరేష్‌ని దింపి వచ్చాం!

** ** **

ఆ ఉదయం ఆలస్యంగా లేచాను. నాకు తెలియకుండా ఈ నిశ్శబ్దం నా నరాల్లోకి పాకుతోంది. నేననుకోకుండానే ఇక్కడి ఒంటరితనం నాకు జంటగా నడుస్తోంది. గోరువెచ్చని నెత్తురు చల్లబడిపోతున్నట్లు- గుండెలోని ఆవిరులు- మంచుపట్టినట్లు- నానుంచి నేను దూరమైపోతున్నట్లు- వర్తమానంలోనుంచి వాస్తవంలోనుంచి పారిపోతున్నట్లు, మంచు పర్వతాల అంచుల నుంచి జారిపోతున్నట్లు పీడకలగా అనిపించింది!

వళ్ళు విరుచుకుని సరాసరి బాత్ టబ్



గోరువెచ్చని నీళ్ళలో పడుకున్నాను. అప్పుడే ఒక నిర్ణయానికి వచ్చాను!

"హాయ్! గుడ్‌మార్నింగ్" కిందకి రాగానే మగ్‌తో కాఫీ ఇస్తూ ఉష హుషారుగా అంది.

"యూనో? ఇంక అతను రాడు!"

ముందు మెరుపు మెరిసి, తర్వాత పిడుగుపడినట్లు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను.

ఏమిటి? నా మనసులో తెగిన గొలుసులు కాళ్లకు చుట్టుకుంటున్నాయి? నేను మాట్లాడకముందే-

"నన్ను న్యూయార్క్ తీసికెళ్లండి. మీరు చూసి ఆనందించే ప్లేసెస్ నేనూ చూస్తాను."

పొద్దున్నే రాజారాం 8.15కి బయలుదేరాడు న్యూయార్క్‌కు. 45 నిమిషాలు డ్రైవ్- లింకన్ పార్క్‌వే పైన. హడ్సన్ నది. వాషింగ్టన్ బ్రిడ్జి ఫీదుగా రోజూ అయిదు డాలర్లు టోల్‌కట్టి న్యూయార్కులో బ్రాంక్స్ ఏరియాలో ప్రవేశిస్తాం.

గ్రాండ్ కాంకోర్స్‌లో దిగి, 181st స్టేషన్‌లో సబ్‌వే ట్రైన్ ఎక్కి మన్‌హాటన్ ఫిఫ్త్ ఎవెన్యూలో దిగి, అక్కడినుంచి న్యూయార్కు వీధులన్నీ తిరగాలి. న్యూయార్క్ అంతా ఇలానే తిరిగాను.

ఆమె సమాధానం చెప్పే లోపు- గట్టిగా దగ్గరకు లాగాను. ఆమె స్తనాలు, రెండు మంచు ముద్దల్లా నా గుండెలకు తగిలాయి. స్ట్రాబెరి బుగ్గల్ని అరచేతుల్లో పట్టుకుని, కసిగా ఆ చెర్రీ జెల్లీ పెదాలను నా నోటిలోనికి లాగాను. ఒక్కసారిగా ఆమె చల్లని పెదాలు నా నోట్లో మండాయి!

ఈరోజున పక్కన ఉష ఉంది. జీన్ పాంటు- ఫుల్ టీ షర్టు- పైన వైట్ జర్కిన్ వేసింది. గాగుల్స్ కూడా పెట్టుకుంది. తనకు కొత్తగా స్వేచ్ఛ లభించినట్లు వదులుగా కురులు వదిలేసింది.

ఒక్కసారిగా మాంటివిల్లి ప్రశాంతతలో నుంచి ఎనిమిది లేన్ల కార్లు- వాషింగ్టన్ బ్రిడ్జి, స్టీలు భూతం, బ్రాంక్స్ నల్లవాళ్ల గలీజు గల్లీలు, సబ్‌వే రైలు హడావుడి శబ్దాలు. రైలు పెట్టెలో చల్లదనం, శవాలు ఊగుతున్నట్లు మాట్లాడని ప్రయాణికులు- ఎలుక కలుగులోనుంచి ఒక్కసారిగా బయటపడినట్లు మన్‌హటన్ ఆకాశ హర్మ్యాలు- ఇవన్నీ చూసి బెదిరిపోయినట్లు- నా చేతిని గట్టిగా పట్టుకుని వదల్లేదు- అక్కడనుంచి వరల్డ్ ట్రేడ్ సెంటర్, ట్విన్ టవర్స్ దగ్గరకు వచ్చాం! నాకెంతో ఇష్టమైన ప్రదేశం!

జంట అందగాళ్లవలె నిలువునా ఆకాశంలోనికి చొచ్చుకుపోయే ఈ రెండు అద్దాల భవనాలు- పైన ఉన్న అబ్జర్వేటరి- ఆపైన ఉన్న ఓపెన్ డెక్ నాకెంతో ప్రియం! థ్రిల్లింగ్‌గా వుంటుంది. అరచేతిలో మెత్తని గులాబీల స్పర్శవుంటే ఈరోజు ఇంకా బావుంది కదా!

కింద, రెండు భవనాల మధ్య థాయ్ ఫెస్టివల్ జరుగుతోంది. వాట్ ఎ లక్! నాకెంతో నచ్చిన థాయ్ కల్చరల్ ఫెస్టివల్ గంటసేపు చూశాం. ఆ భవనాలు మాకు గొడుగుపట్టినట్లు నీడ పడుతుంటే- రామాయణంలోని దేవతలు- అక్కడ నర్తిస్తుంటే ఇక్కడ వినిపించే సంగీతం అవుటాఫ్‌ది వరల్డ్ మ్యూజిక్‌లా వుంది! నేను పులకించిపోయాను.

అంతసేపు నన్ను అంటిపెట్టుకుని ఉన్న ఆమె సున్నితమైన ఉనికి కూడా అందుకు కారణం కావచ్చు.

"రా పైకి వెళ్దాం. బాగుంటుంది" అన్నా. 12 డాలర్ల టికెట్లుకొని నూట పది అంతస్తులు 57 సెకెండ్లలో తీసుకుని వెళ్ళే రాకెట్టులాంటి ఎలివేటర్లో అబ్జర్వేటరీకి వచ్చాం!

ఓహ్! వాట్ ఎ ఫీలింగ్- ప్రపంచం అంతా మీ పాదాల కింద ఉన్నట్లు! ఈరోజు ఎంత ఆనందంగా వుంది. చుట్టూ తిరిగాం. ఒక్కొక్క విండో దగ్గర- అక్కడ నుంచి కనపడే ప్రదేశం గురించి వివరాలు... నేను చాలాసార్లు ఒంటరిగా వచ్చి చూసినవే- ఈరోజు ఇంకా అందంగా వున్నాయి.

"ఏమయినా తింటావా?" అబ్జర్వేటరీ రెస్టారెంటుకి వెళ్లాం. అక్కడన్నీ వున్నాయి. తనేమీ వద్దంది! అక్కడ వున్న స్ట్రాబెరీ ఐస్‌క్రీం పొగలు చిమ్ముతోంది! చెర్రీ జెల్లీ ఎర్రగా మెరుస్తున్నది. ప్లాస్టిక్ స్పూన్‌తో ఆ గులాబీ రంగు మంచు ముద్దని నోట్లో పెట్టుకున్నాను. నీటిలో నిప్పులా ఒక్కసారిగా నోరు కాలింది.

తర్వాత ఓపెన్ టెర్రస్‌కి ఎస్కలేటర్‌లో వెళ్లాం. ఒక్కసారిగా అట్లాంటిక్ చలిగాలులు ఊపేశాయి. గట్టిగా రైలింగ్ పట్టుకుని తన్మయత్వంతో చుట్టూ పరికించి చూశాను.

అదిగో లేడీ లిబర్టీ- ఇటు ఎంపైర్ స్టేట్ బిల్డింగ్- అటు స్టేటన్ ఐలాండ్! కాళ్లకింద కనులముందు మన్‌హాటన్ మహాసౌధాలు- తోరణాల్లాగా ఈస్ట్ రివర్ మీద వంతెనలు. ఆకాశంలో తూనీగల్లాగా తిరుగుతున్న హెలికాప్టర్లు- మధ్యలో పెద్ద ఎమరాల్డ్‌లాగా సెంట్రల్ పార్క్... థ్రిల్లింగ్! రియల్లీ వండర్‌ఫుల్!

"ఉషా" అని దగ్గరకు లాగాను. ఆమె బుగ్గలు ఇందాక చూసిన స్ట్రాబెరీ రంగులో వున్నాయి. ఆమె పెదాలు- చెర్రీ జెల్లీలా మెరుస్తున్నాయి. నా వంట్లో నుంచి ఏవో సెగలు వస్తున్నాయి. మా చుట్టూవున్న వాళ్లు- కౌగిలింతలు, ముద్దులలో మునిగి వున్నారు.

"ఎలావుంది ఇక్కడ?"

అడక్కుండా వుండవలసింది!

"ఏముంది, ఇక్కడ...?"

నాకైతే అక్కడనుంచి దూకాలని అనిపించింది! తర్వాత, ఆమెను కిందకు తోయాలనే భయంకరమైన ఆలోచన వచ్చింది!

"ఏమీలేదా? నీకు ఎక్కడా తేడా లేదా?"

ఆమె సమాధానం చెప్పేలోపు- గట్టిగా దగ్గరకు లాగాను. ఆమె స్తనాలు, రెండు మంచు ముద్దల్లా నా గుండెలకు తగిలాయి. స్ట్రాబెరి బుగ్గల్ని అరచేతుల్లో పట్టుకుని, కసిగా ఆ చెర్రీ జెల్లీ పెదాలను నా నోటిలోనికి లాగాను. ఒక్కసారిగా ఆమె చల్లని పెదాలు నా నోట్లో మండాయి! మెల్లమెల్లగా ఆమె చేతులు నా మెడకు చుట్టుకున్నాయి! ●